తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
13 సెప్టెంబర్ 2025
పేజీలు : 10

# త్వరగా ఇండ్లు నిర్మాణం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం హన్వాడ మండలం వేపూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకున్న పావనితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మాణం చేసుకున్నారు? 540 చదరపు అడుగులలో మేడం అని పావని కలెక్టర్‌కు తెలిపారు. దశలవారీగా నిర్మాణం ననుసరించి అకౌంట్లో డబ్బులు జమ అయినవా?, పావని ఇంటి లోకి వెళ్ళి గోడలు,స్లాబ్ వరకు పూర్తయిన ఇంటి నిర్మాణం పరిశీలించారు. నిర్మాణం తీరు పరిశీలించిన కలెక్టర్ ఇల్లు చాలా అందంగా నిర్మాణం చేసుకున్నారని కలెక్టర్ అన్నారు. పావని కుటుంబ సభ్యులు, పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారురాలు పావని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు ముందు గుడిసెలో నివసించినట్లు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని,? గ్రామంలో ఇండ్లు మంజూరు అయినవి, ఇంటి నిర్మాణం గ్రౌండింగ్ అయినవి, కానివి తదితర వివరాలను పంచా యతీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ సిబ్బ ందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ చేయని ఇండ్లను త్వరగా నిర్మాణం ప్రారంభించేలా చూడాలని ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. అనంతరం గ్రామంల ఆయుష్ ఆరోగ్య మందిరం ను కలెక్టర్ తనిఖీ చేశారు ఆయుష్ ఆరోగ్యం మందిరం సిబ్బంది సంఖ్య? రోజు ఓ పి. ఎంత మంది తదితర వివరాలు తెలుసుకున్నారు. ఆయుష్ ఆరోగ్య కేంద్రం మందిరం చుట్టూ చెత్తచెదారం గమనించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామం మొత్తం క్లీన్‌గా లేదని, చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ *మిగతా 4లో..*



# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 12 జనం సాక్షి :** వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు పానగల్ వెళ్లవలసిన రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్లో మున్సిపాలిటీ, రోడ్లు భవనాలు, పబ్లిక్ హెల్త్ అధికారులతో రోడ్డు విస్తరణ పనులు, ఆయా మున్సిపాలిటీలలో పబ్లిక్ హెల్త్ ద్వారా పూర్తి చేయాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణ పనులపై మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోతున్న కుటుంబాలలో ఇప్పటికే 23 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని మిగిలిన అర్హులైన వారికి టిడిఆర్ కింద లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అందువల్ల రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణా లను వెంటనే తొలగించే ప్రక్రియ మొదలు పెట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఇప్పటికే చాలా అయిందని ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే నిర్మాణాలను తొలగించే ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. అదేవిధంగా రోడ్డు పక్కన ఆక్రమణ చేసిన యజమానులకు నోటీస్ జారీ చేసి అక్రమ నిర్మాణాలు తొలగించాలని సూచించారు. పానగల్, పెబ్బేరు రోడ్డు విస్తరణకు సంబంధించి రోడ్డు పై ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్‌లు మార్చే ప్రక్రియ మొదలు పెట్టాలని అందుకు అవసరమైన నిధులు విద్యుత్ శాఖకు బదలాయించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. నిర్దేశించిన అలైన్మెంట్ ప్రకారం బి.టి. రోడ్డు వేసే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ ఇంజనీరును ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ పై సమీక్ష నిర్వహిస్తూ ఇప్పటికే టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా వనపర్తి జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలలో మంజూరు అయిన అభివృద్ధి పనులను *మిగతా 4లో..*

# వర్షపు నీటితో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్12 జనంసాక్షి** ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మర్రికుంట చెరువు బండ్ ను సందర్శించి అక్కడ నుంచి నీటి ప్రవాహ మార్గాలను, పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు, అధికారులతో మాట్లాడి కాల్వ ప్రవహించే మార్గాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందు లు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా *మిగతా 4లో..*

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**మాగనూర్ సెప్టెంబర్ 12(జనం సాక్షి):** మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే రెండు టిప్పర్లను టాస్క్ ఫోర్స్, మగనూరు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నల్లగట్టు మారెమ్మ టెంపుల్ రోడ్డుపై పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడ్డాయని రెండు టిప్పర్ డ్రైవర్లు, ఓనర్ల పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు. మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.




# ఒక్క కాల్‌తో.. ఫిర్యాదు

### ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్

### మరింత పారదర్శకంగా అమలు



**కొడిపల్లి సెప్టెంబర్12,(జనంసాక్షి)** కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అలాగె లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి వడివడిగా నిర్మాణాలు జరగాలని అధికారు లను ఆదేశించారు. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందేనని దీనిలో భాగంగా నిర్మాణలకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ఈ క్రమంలో ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. *మిగతా 4లో..*



## నేడు జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ జట్లు ఎంపిక

**ఉర్కొండ సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** కబడ్డీ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో నేడు సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు ఉప్పునుంతల మండలంలోని వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ లు తెలిపారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు తేది 30-11-2009 తర్వాత జన్మించి బాల బాలికలు 55 కిలోల లోపు బరువు కలిగి ఉండి ఆధార్ కార్డు, ఎస్ ఎస్ సి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్ తో హాజరు కావాలని, ఎంపికలకు వచ్చే క్రీడాకారులు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె రమేష్ 9951629694 ,మోహన్ లాల్ 9912524385, నెంబర్లను సంప్రదించాలనీ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలిపారు.

## శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి శ్రీకారం



**మక్తల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలో బీ.సీ కాలనీలో నిర్మాణం చేసే శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి సిల్పీ పాండుకు శుక్రవారం మూడు లక్షల రూపాయల నగదును చెల్లించి గుడి నిర్మాణానికి శ్రీకారం చేశారు. శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో గుడి నిర్మాణ పై అఖిలపక్ష నాయకులు చర్చించి త్వరగా గుడి నిర్మాణం పూర్తి చేయుటకు అందరుసహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బి కొండయ్య, లక్ష్మారెడ్డి, పి.నర్సింహా గడ్, రాజుల ఆశిరెడ్డి, జె.చిన్నహన్మంతు, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, నీలప్ప, కావలి వెంకటేశ్, సత్యనారాయణ గౌడ్, వల్లంపల్లి లక్ష్మన్, జుట్లశంకరు, అంబదాస్, మిఠాయి రమేష్, కథలప్ప, తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో**

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని అజలాపురం గ్రామానికి చెందిన కేషమోని ఇంద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్ , నల్లపల్లి నరసింహ,కొప్పుల రవి,కేశమని సత్తయ్య, కేశ మౌని శేఖర్ గౌడ్ ,కోరూపురు కుమార్ ,కేశ మౌని లింగం గౌడ్, కేశ మౌని శంకర్ గౌడ్ ,కలకండ బుచ్చయ్య, గోరెట్ల రమేష్ , గోరెట్ల కేశమోని పరమేశ్ ,పబ్బు జంగయ్య, రేవల్లి మహేష్ ,కేశ మౌని జంగయ్య, బీరప్ప,మహేష్,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లోకపల్లి లక్ష్మమ్మ ఆలయ ఆదాయం రూ.9.76 లక్షలు

**ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆలయ కమిటీ తీర్మానం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట మండలం లోకపల్లి సంస్థానం రాణీ లక్ష్మమ్మ శ్రావణ మాసం ఉత్సవాల సందర్భంగా ఆలయానికి 9 లక్షల 76 వేల 26 రూపాయల ఆదాయం వచ్చింది. శుక్రవారం నారాయణపేట మండలం శ్రీశ్రీ లోకాయపల్లి లక్ష్మమ్మ దేవాలయ కమిటీ కార్యవర్గ సమావేశం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, హరి నారాయణ బట్టడ్ అధ్యక్షతన ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ శ్రీ లోకపల్లి లక్ష్మమ్మ శ్రావణమాస ఉత్సవాల ఆదాయ వివరాలు ఆలయ కమిటీ కోశాధికారి లప్ప అశోక్ లెక్కలను చదివి వినిపించారు. మొత్తం శ్రావణ మాసం ఒక నెల ఆదాయం 9,76,026 రావడం జరిగిందన్నారు. (హుండీ ఆదాయాలు, హారతి ఆదాయములు, మైక్ ద్వారా నగదు విరాళములు, టెంకాయ,అర్చన టికెట్ల ద్వారా టెంకాయల టెండర్ ధర వచ్చిన ఆదాయ, నారాయణపేటలో చందా ద్వారా నగదు విరాళముల, అమ్మవారి వడి బియ్యం అమ్మగా వచ్చిన నగదు రూపాయలు మొదలగు నవి). అలాగే శ్రావణమాసం ఒక నెల మొత్తం ఖర్చులు 4,51,712 అయ్యాయని మిగిలిన రూపాయలు 5,24,313 అని సమావేశంలో వివరించారు. ఆలయ కమిటీ కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయంలో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీ శ్రీ కోట ఆంజనేయస్వామి శిఖర నిర్మాణం చేయుటకు దాతల సహకారంతో వాటి పనులు పూర్తి చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో బిటి రోడ్డు పనులు పూర్తి చేయుటకు ఆలయ కమిటీ సభ్యులం దరూ కలిసి ఎమ్మెల్యే కు వినతి పత్రం మరొకసారి కలిసి సమర్పించాలని సభ్యులతో కోరారు. అమ్మ వారి జాతర మహోత్సవంలో నగదు, వస్తువుల రూపేణా అందించినటువంటి భక్తులందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో అమ్మవారి జాతర ఉత్సవాల ను బ్రహ్మాండంగా పూర్తి చేసిన టువంటి ఆలయ కమిటీ సభ్యులందరినీ అభినందిస్తూ ఇక ముందట ఈ విధంగానే కొనసాగాలని గౌరవ అధ్యక్షులు హరి నారాయణ భాట్టాడ్ కమిటీ సభ్యులను కోరారు.ఈ సమావేశంలో ఆలయ పూజారి సోమశేఖర్ స్వామి, ఉపాధ్యక్షులు లడ్డి రాధాకృష్ణ, సభ్యులు చంద్ర శేఖర్ గౌడ్, పిల్లి నరసింహు లు, గొల్ల బుగ్గన, రమాకాంత్ సంతోష్ నామాజీ, సలహా సమితి సభ్యులు ఆత్మరామ్ హెడికే, గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు, చిన్న రాంరెడ్డి, గ్రామపంచాయతీ సెక్రెటరీ నరహరీ,భక్తులు బోయ మహే ష్, గాల సిద్ధమ్మ , రవికుమా ర్ గౌడ్, పీ జాధవరావు, మన్నె ప్రభంజన్ పాల్గొన్నారు.



# ఎంపి డీకే అరుణను కలిసిన బంగ్ల లక్ష్మి కాంత్ రెడ్డి

**నర్వ, సెప్టెంబర్12 (జనంసాక్షి):**
మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు తెలంగాణ ఎస్ఎఫ్సీ ఛైర్పర్సన్ డీకే అరుణమ్మను హైదరాబాద్, జూబ్లీ హిల్స్‌లోని ఎంపీ స్వగృహంబున మర్యాదపూర్వకంగా కలిసి, మక్తల్ నియోజకవర్గం, కృష్ణా రైల్వే స్టేషన్లో మూడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపే విదంగా కృషి చేసినందుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మి కాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు మండలంలోని విద్యా వైద్యం రవాణా రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు మంచినీటి సమ స్యలపైన శ్రీమతి డీకే.అరుణమ్మతో చర్చిం చారు. అరుణమ్మ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ ప్రతి గ్రామాన బీజేపీ పార్టీ నుండి అభ్య ర్థులను నియమించి గెలుపుకై కృషి చేయాలనీ సూచించారు. ఆత్మకూరు మండల అభివృద్ధికి కావాల్సినన్ని నిధులు సమకూరుస్తానని ఈనెల 17వ తారీకు రోజు ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబి రాలు ఏర్పాటు చేసి కార్యకర్తలనుండి రక్త దా నం చేయించాలని 18, 19వ తేదీలల్లో మక్త ల్ నియోజకవర్గంలో పర్యటిస్తానని తెలియ జేసారు. అచంపేట మాజీ ఎమ్యేల్యే గువ్వల బాల్ రాజు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంబాలాపురం రాము,ఆత్మకూరు మండలం రూరల్ మాజీ బీజేపీ అధ్యక్షులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి అరుణమ్మను కలిసి కృతజ్ఞతలు తెలిఫి పుష్పగుచ్చాం అందించారు.

# శక్తి పీఠం చేస్తున్న గోసేవ అభినందనీయం

**- లయన్ హరినారాయణ భట్టడ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, సెప్టెంబర్12 (జనంసాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో శక్తి పీఠం నిర్వహిస్తున్న సురభి గోశాల చేస్తున్న గో సేవ అభినంద నీయం అనిలయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, నారాయణ పేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లయన్ హరినారాయణ భట్టడ్ అన్నారు.ఆయన తో పాటు సతీమణి లయన్స్ క్లబ్ అఫ్ నారాయణ పేట అధ్య క్షురాలు సరితా హరినారాయణ భట్టడ్ శుక్రవారం శక్తి పీఠం సురభి గోశాల ను సందర్శించి ప్రత్యేకంగా గోపూజ నిర్వహించారు. నారాయణ పేట జిల్లా కేంద్రములో శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం - శక్తి పీఠం ఆధ్వర్యములో సురభి గోశాలను ఏర్పాటు చేయడం తద్వారా గోసేవ చేయడం అభినంద నీయమని హరినారాయణ భట్టడ్ అన్నారు. నారాయణ పేట చరిత్రలోనే జిల్లా కేంద్ర ములో మొట్ట మొదటి గోశాలను ఏర్పాటు చేసిన ఘనత శక్తి పీఠంకు దక్కిందని అన్నారు. శక్తి పీఠం సురభి గోశాలలో 60 కి పైగా గోమా తల సేవ, సంరక్షణ కొనసాగు తున్నదని, గోశాల నిర్వహణ అంత సులువైన విషయము కాదని ఆయన అభిప్రాయ పడ్డారు.మన ప్రాంత ములో వెలిసిన గోశాలను సంరక్షించు కోవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్ర మములో లయన్ బబిత సాకేత్ భట్టడ్, లయన్ ఆత్మా రామ్ ఎడ్కే తదితరులు పాల్గొన్నారు.





# ఎల్ఓసి చెక్కుల అందజేత



**నర్వ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** నర్వ మండల పరిధిలో జంగం రెడ్డి పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి 8,79,000 రూపాయల చెక్కులను తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమ,మత్స్యకార,క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా ఇందిరమ్మ ఇండ్ల చెక్కులు,సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ చెక్కులను జంగం రెడ్డిపల్లి కమ్మనూరు గ్రామాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జంగం రెడ్డి పల్లి గ్రామంలో బేస్మెంట్ పూర్తిచేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల చెక్కులను నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మండల ఎంపీడీఓ శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి చేతుమీదుగా చెక్కులను పంపిణి చేశారు. అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ నర్వ మండలంలోని ప్రజల అనారోగ్య సమస్య లపై అడిగిన వెంటనే ఎల్ఓసిలు ఇస్తూ ప్రజల ఆరోగ్య విషయంపై స్పందిస్తూ ఆర్థికంగా చేయూతనిస్తూ ఎన్నో కుటుంబాలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న మంత్రికి నర్వ మండల ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు,బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే చెక్కులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు,ఇండ్లు మంజూరు అయిన వాళ్లలువేగంగా పనులు మొదలు పెట్టాలని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విష్ణు, జిల్లా నాయకులు,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జంగం రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- సీఐ శివశంకర్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



జాతీయ లోక్ అదాలత్ సద్విని యోగం చేసుకుని సమస్యల నుంచి బయట పడాలని నారా యణపేట పోలీస్ సిఐ శివ శంకర్ ఒక ప్రకటనలో సూచిం చారు. నారాయణ పేట సర్కిల్ పరిధిలోని నారాయణపేట టౌన్, రూరల్, దామరగిద్ద పోలీస్ స్టేషన్లో చాలా కాలంగా కోర్టులో పెండిగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 13వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో నారాయణపేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుం దనీ తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడ దగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయో గ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియో గించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం లోకల్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాలనీ తెలిపారు.

## గుడెబల్లూరులో వన మహోత్సవం

**కృష్ణ, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామంలో శు క్రవారం పంచాయతీ సెక్రటరీ రాఘుస్వామి ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. గ్రామంలో ప్రతి ఇంటికి చెట్లను పంపిణీ చేశారు. నాటిన మొక్కలను చెట్లుగా సంరక్షించేందుకు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, అని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పంచాయితీ కార్యదర్శి రఘు స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు గ్రామ పంచాయతీ కార్మికులు, చెవిటోళ్ల తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా బిక్కుమాండ్ల శ్రీనివాసులు



**వెల్దండ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బిక్కుమాండ్ల శ్రీనివాసులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాల యంలో మండల ఆర్యవైశ్య సంఘం సమా వేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ సమక్షంలో నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పాలాది సంతోష్ కోశాధికారి జూలూరు సైదులు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షులు అంజ నేయులు,పూరి వజ్రాలింగం,మిరియాల రాజయ్య,శివ ,జూలూరి కుమారస్వామి కృష్ణ,జూలూరు బాలస్వామి జగదీశ్వర్, బికుమాండ్ల రాజు అనిల్ , పసుపుల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దశ దినకర్మలో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్



**వెల్దండ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని చెర్కూరు గ్రామానికి చెందిన ఉప్పల నరసింహస్వామి తండ్రి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆకృతి గార్డెన్లో ఏర్పాటుచేసిన ఉప్పల లక్ష్మయ్య గారి దశదిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఆనంద్ కుమార్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ మాజీ ఎంపీటీసీ నిరంజన్ యూత్ వింగ్ అధ్యక్షులు యాదగిరి యువ నాయకులు పోలే అశోక్ జంగిలి ఆనంద్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ మాజీ వార్డ్ మెంబర్ ప్రసాద్ ప్రసాద్,శ్రీనివాసులు, సత్యం, మైసయ్య, రమేష్ గౌడ్ కొండల్ ,కొండల్ రెడ్డి, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఖాన్ దొడ్డి పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**కృష్ణ, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** కృష్ణ మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో, పాఠశాలను ఎంపీడీవో విజయలక్ష్మి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి విద్యా అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు గ్రామ పెద్దలు కలిసి మొక్కలు నాటారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించి ప్రతిరోజు విద్యార్థులు వచ్చే విధంగా చూడాలని సూచించారు. పాఠశాలలకు సంబంధించిన ప్రహరీ గోడ, మరమ్మతుల పనులు, గురించి అడగగా కచ్చితంగా సాంక్షన్ చేయడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



**కృష్ణ, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** మండలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ సమక్షంలో నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును అందుకున్న హిందీ ఉపాధ్యాయులు పద్మ, క్రిష్ణ కస్తూర్బా (కేజీబీవీ) ఎస్ఓ శాలిని, సిఆర్‌పి అమిన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, వారికి ఘనంగా సన్మానించారు. ఆనంతరం ఎస్ ఓ శాలిని మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో కేజీబీవీ ప్రారంభ మైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపుగా 15 సంవత్సరాల నుండి ఎంతోమంది అనాధ, బడుగు బలహీన వర్గాల పిల్లల్ని విద్యార్థులను కేజీబీవీలో చేర్చుతూ వారి విద్యాభివృద్ధికి కృషి చేసినటువంటి పద్మ మేడం కేజీబీవీ కృష్ణ నందు పని చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. పద్మ్ ను స్ఫూర్తిగా తీసుకొని మిగతా ఉపాధ్యాయ బృందామంతా తమ కర్తవ్యాన్ని బాధ్యత గా బావించాలని కేజీబీవీ లలో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధి బృందం, మండల సిఆర్పి అమిన్ రెడ్డిగారు విద్యార్థినిలు, పాల్గొన్నారు.

## మెడిటేషన్‌పై అవగాహన

**ఖిల్లా ఘనపురం, సెప్టంబర్ 12 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోనిలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రాం భాగంగా శుక్రవారం స్థానిక హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు విద్యార్థులకు మెడిటేషన్‌పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మొదటిరోజు రిలాక్సేషన్, మెడిటేషన్ రెండో రోజు నిర్మలీకరణ ప్రక్రియ, మూడో రోజు అంతరంగంతో అనుసంధానం ద్వారా పిల్లల్లో ఉన్నటువంటి ఒత్తిడి, ఆందోళన తగ్గించి భవిష్యత్తుకు ఉపయోగపడే జీవన నైపుణ్యాలను వారిలో పెంపొందించే విధంగా వారిలో ప్రశాంతతను, శాంతిని కలుగచేసే విధంగా ధ్యాన సెషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, హార్ట్ఫుల్నెస్ సంస్థ వాలంటీర్స్ , దీర్ఘయువు,మధు, రాజా శేఖర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## మిల్లర్లు సిఎంఆర్ ధాన్యాన్ని త్వరగా ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 12 జనం సాక్షి**

మిల్లుల ద్వారా ఎఫ్.సి.ఐ.కు ఇవ్వాల్సిన సిఎంఆర్ ధాన్యాన్ని త్వరగా ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం మదనపూర్ మండలంలోని వాసవి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లులో ఉన్న ప్రస్తుత నిల్వ ఉన్న ధాన్యం స్టాకులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా మిల్లుకు కేటాయించిన ధాన్యం, ఇప్పటి వరకు అప్పగించిన ధాన్యం, మిగిలి ఉన్న ధాన్యం నిల్వలను పరిశీలించారు. నిల్వలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, ధాన్యం నిల్వల లభ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారులతో మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ) కాశీ విశ్వనాథ్, మిల్లరు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## త్వరగా ఇండ్లు నిర్మాణం చేసుకోవాలి






కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం లేకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాలు వ్యాపిస్తాయని పంచాయతీ సెక్రెటరీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెటర్నరీ సబ్ సెంటర్‌లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ విధులకు సరిగా రావడం లేదు మాకు చాలా ఇబ్బందిగా ఉంది అని గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు వెటర్నరీ సబ్ సెంటర్‌కు వెళ్ళిన కలెక్టర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ నరేష్ విధులకు హాజరు కాక గైర్హాజర్ అయ్యారని తెలుసుకున్నారు. జిల్లా వెటర్నరీ అధికారితో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన లైవ్ స్టాక్ అసిస్టెంట్ నరేష్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు.

## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి

త్వరగా పూర్తి.చేయాలని పబ్లిక్ హెల్త్ కార్యనిర్వహక ఇంజనీరును ఆదేశించారు. డ్రైన్, సెంటర్ లైట్, మినీ ట్యాంక్ బండ్, పార్కు, ఓపెన్ జిమ్, సమీకృత మార్కెట్ తదితర అభివృద్ధి పనులను నిర్ణిత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు విస్తరణ సందర్భంగా పబ్లిక్ హెల్త్, రోడ్లు భవనాల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, రోడ్డు వేశాక పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ వారు రోడ్డు ను తవ్వే చర్యలు ఉండకూడదని, ఏదైనా ముందుగానే సమన్వయం చేసుకొని పనులు చేపట్టాలని సూచించారు. పబ్లిక్ హెల్త్ కార్యనిర్వాహక ఇంజనీరు విజయ భాస్కర్ రెడ్డి, డి ఈ పబ్లిక్ హెల్త్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్





**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 12 (జనం సాక్షి)**

బలవంతంగా కాకుండా, ఇష్టంగా చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.

శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో 10వ తరగతి విద్యార్థులకు లక్ష్య నిర్దేషము,జీవన నైపుణ్యాలపై ప్రేరణ తరగతులను సైకాలజిస్ట్, మోటివేటర్ తో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చదువుకు సమస్యలు అడ్డుకాకూడదని, సమస్యలన్నింటిని పక్కనపెట్టి కష్టమైనప్పటికీ ఇష్టంగా చదివి విజయం సాధించాలన్నారు. గతంలో తను కూడా ఇంజనీరింగ్ చదువు పూర్తి చేసినప్పటికిని, ఇతరులతో ప్రేరణ పొంది ఐఏఎస్ కాగలిగానున్నారు. జీవితంలో చదువు చాలా ముఖ్యమైన దాని, చదువులను నిర్లక్ష్యం చేసి చాలా మంది విద్యార్థులు పాఠశాలలకు సక్రమంగా హాజరు కాకుండా పత్తి చేన్లలో పనులకు వెళ్తుండడం గమనించడం జరిగిందిని, హాజరు శాతం తగ్గిపోవడం వల్ల 10వ తరగతిలో ఆశించినంతగా ఫలితాలు రావడం లేదన్నారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో 26వ స్థానం సాధించినప్పటికిని, ఈసారి విద్యార్థులు జిల్లాలో 100 శాతం ఫలితాలు సాధించాలానే లక్ష్యంతో రెండు సెషన్లలో ప్రేరణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు 10వ తరగతి చాలా ముఖ్యమైనదని, పాఠశాలలకు గైర్హాజరు కాకుండా 10/10 మార్పులు సాధించి భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్ లు అవ్వాలని సూచించారు. గత సంవత్సరం జిల్లాలో పదవ తరగతిలో 92 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో వందకు వంద శాతం ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. విద్యారంగంలో జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించే విధంగా మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మోటివేటర్ శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒక్క కాల్‌తో.. ఫిర్యాదు

హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లో దీన్ని ఏర్పాటు చేశారని.. రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించారన్నారు. దీనికి 1800 599 5991 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారని ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్‌కి లబ్ధిదారులు, సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి.. పరిష్కా రం అయ్యేలా చూస్తారన్నారు. అంతే కాకు ండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటో లను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కలను నెరవేర్చుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బంది లకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో కృష్ణ, ఆర్ ఐ శ్రీహరి, అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

**తూప్రాన్ సెప్టెంబర్ 12( జనం సాక్షి):** మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా ముస్లింలు తూప్రాన్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. తూప్రాన్ మండల కేంద్రంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించినారు. మసీదు నుండి రోడ్డు వరకు పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ నాయకులు సత్తార్ ఎస్ఐ శివానందం,బబ్లు, సమీద్ ,బబ్లు, ఉమర్, షారుక్, ఫైసల్, శివయ్ కు , కమిటీ సభ్యులు సమద్ నయీమ్ రజాక్ రఫీక్ షర్ఫుద్దీన్ మహమ్మద్ బేగ్ సంయుద్దీన్ గౌస్ ఫహీం ఉస్మాన్ గులాం జిలాని మోయిజ్ అప్సర్ ఇర్షాద్ అజ్జు లయకు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటితో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి

కాలువ నిర్మాణం చేపట్టాల ని సూచించారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవ ంతం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

**డిజిటల్ లైబ్రరీ సేవలను వినియోగించుకోవాలి**

జిల్లాలోని నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ సేవలను సద్విని యో గం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికం గా సందర్శించిన కలెక్టర్ గ్రంథాలయానికి వచ్చి న పాఠకులకు పలు సూచనలు చేశారు. డిజి టల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సేవల గురించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను అడిగి తెలుసు కున్నారు. డిజిటల్ గ్రంథాలయం ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థుల కు కావాల్సిన అన్ని రకాల సమాచారం, దిన పత్రికలు, ఆన్లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని వీటిని ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా గ్రంథాల యం భవనం మొదటి అంతస్తు నిర్మాణ పను లను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశిం చారు. భవన నిర్మాణ విషయంలో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,



తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, సాయి, ఇంజనీరింగ్ అధికారులు, స్థానికులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ పుట్టినరోజు







**అచ్చంపేట సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరిగింది. అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొదటగా హాజీపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గని గజమాలతో సన్మానించారు. అంతరం అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం , ఏర్పాటు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి విచ్చేసి నటువంటి నాయకులు కార్యకర్తలకు క్యాంప్ ఆఫీస్ ఆవరణంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడమయింది అనం తరం బోలెగట్పల్లి లేనీటి ఫౌండేషన్ వద్ద వృద్ధు లకు పండ్లు బట్టలు అన్నదానం నిర్వహించారు. ఉమామహేశ్వర క్షేత్రంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పోరాట స్మృతి చిహ్నాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి




**తెలంగాణ రైతంగ సాయుధ పోరాట చరిత్రని బిజెపి పార్టీ వక్రీకరిస్తుంది**

**-సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్**

**సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు**

**చేర్యాల/ధూల్మిట్ట సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్మృతి చిహ్నాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, తెలంగాణ రైతంగ సాయుధ పోరాట చరిత్రని బిజెపి పార్టీ వక్రీకరిస్తుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మద్దూరు మండలంలోని వీర బైరాన్ పల్లి గ్రామంలో 118 మంది అమరవీరులైన బురుజు, స్తూపం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బురుజు వద్ద ఏర్పాటుచేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈసభకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభకు మంద పవన్ హాజరై మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 11న ప్రారంభమైన వార్షికోత్సవాలు 17 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీర బైరాన్ పల్లి లాంటి పోరాట ఘట్టాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేసేంతవరకు సిపిఐ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. నేడు కొత్తగా బిజెపి ఆర్ఎస్ఎస్ హిందూ ముస్లింల మధ్య కొట్లాటగా చిత్రీకరిస్తూ ఏ చరిత్ర లేని బిజెపి సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తుందని మండిపడ్డారు. గుండ్రంపల్లి, బైరాన్ పల్లి, కూటిగల్ లాంటి ఖిల్లాలను గుర్తిస్తూ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ఎనేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, యెడల వనేశ్, కిష్టపురం లక్ష్మణ్, కొమ్ముల భాస్కర్, జెరిపోతుల జనార్దన్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, సంగెం మధు, రామగళ్ల నరేష్, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, కర్నాల చంద్రం, పిట్ల మల్లేశం, బేక్కంటి సంపత్, వేల్పుల ప్రసన్నకుమార్, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి సుధాకర్, నంగి సత్తయ్య, మాడిశెట్టి శ్రీధర్, కడుదూరి పుల్లారెడ్డి, మనెపల్లి కిష్టయ్య, ఎండి.యాసీన్, బూర సీతారాములు, కర్రె నర్సిరెడ్డి, చేర్యాల స్వామి దాసు, బింగి పోచయ్య,పాకనాటి పాల్గొన్నారు.

# స్కూల్ ఆటో బోల్తా



**గట్టు, సెప్టెంబర్ 12 (జనం సాక్షి)**
సల్కాపురం గ్రామానికి చెందిన బోయ మౌలాలి ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా! అతనికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగపిల్లాడు కలరు. తన రెండవ కూతురు శివాని, వయసు 7 సంవత్సరాలు, ఆరగిద్ద గ్రామంలో జ్ఞాన సరస్వతి అప్పర్ ప్రైమరీ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్నది. ఈమెతో పాటు వీరి గ్రామంలో మరికొందరు స్కూల్లో చదువుతున్నారు. శుక్రవారం ఉదయం స్కూల్ విద్యార్థులను ఆటోలో ఎక్కించుకొని ఆరగిద్ద కు వెళ్తుండగా మార్గమధ్యలో గట్టు బజారి వరి చేను దగ్గర ఈ రోజు ఉదయం అందాజా 8:30 గంటలకు అట్టి ఆటో డ్రైవర్ వీరేష్ అట్టి ఆటోని అతివేగంగా జాగ్రత్తగా నడపడం వలన ఆటో బోల్తా పడింది. వీరిలో బోయ మౌలాలి కూతురు శివాని, మరికొందరికి గాయాలు అయినాయి అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 15 నుంచి దోస్త్ స్పాట్ అడ్మిషన్స్ ప్రారంభం

**మక్తల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**
మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులను చదివేందుకు దోస్త్ ద్వారా స్పాట్ అడ్మిషన్స్ ఈనెల 15వ తేదీ నుంచి 17 తేదీ వరకు నిర్వహించనున్నట్లు మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. ఇప్పటివరకు దోస్త్ ద్వారా అప్లికేషన్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొనని వారు, రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు లభించని వారు కళాశాలకు అన్ని వర్జినల్ సర్టిఫికెట్ తీసుకొని వచ్చి అడ్మిషన్స్ పొందగలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మాజీ సర్పంచ్ - ముక్తాల శేఖర్**




**వెల్దండ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**
వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన కటిక నిరంజన్ గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతుని కి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గుంటి రామకృష్ణ,గోరేటి దశరథం,జల్లెల శీను, జల్లెల అశోక్,మహమ్మద్ అన్వర్, బాకారం భరత్, కానుగుల శేఖర్,వసంత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు



**మల్దకల్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**
మాతృభాషలో ప్రావీణ్యం సంపాదించడమే కాకుండా జాతీయ భాష అయినటువంటి హిందిపై అవగాహన ఏర్పరచుకొని కనీస పరిజ్ఞానాన్ని సంపాదించి మాట్లాడడానికి నేర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. శుక్రవారం అమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 14 జాతీయ భాష హిందీ దినోత్సవ సందర్భంగా వేడుకలను ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు. సుమారు 90కి పైగా ప్రదర్శనలను హిందీ ఉపాధ్యాయురాలు సరిత మార్గదర్శకత్వంలో విద్యార్థులు హిందీలో ప్రదర్శించి వివరించారు. హిందీ భాష ప్రాధాన్యతను గురించి ఉపన్యాస పోటీలు,నృత్యాలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భవనం పరిశీలన : డీఈవో

**పాపన్నపేట,సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**
మండల పరిధి లోని నామాపూర్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి డా. రాధాకిషన్ పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల భద్రత దృష్టా అ భవనం స్థితిగతులను ఆయన పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి ఉపాధ్యాయులతో చర్చించి,వారికీ తగు సూచనలు చేశారు. మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్,ఎస్ వో నవీన్ తదితరులు ఉన్నారు.



## శ్రీ బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు



**జడ్చర్ల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట డాక్ (ఐబి) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవీనవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా నారాయణ యాదవ్

**భూత్పూర్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు. దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కడప నారాయణ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా మల్లేష్, శ్రీశైలం,భీమా స్వామి,ప్రధాన కార్యదర్శి గా భీమారాజు, కోశాధికారులుగా వెంకట్ రాజు, బ్రహ్మయ్య, కార్యదర్శులుగా వెంకటేష్, ఖాదర్, సాంస్కృతిక కార్యదర్శులు కృష్ణయ్య, సాయిలు, నర్సింహులు, సలహాదారులు నారాయణ గౌడ్, మురళీధర్ గౌడ్, అశోక్, బస్వరాజు గౌడ్, చంద్రశేఖర్, నవీన్, విజయ్, గోవర్ధన్ గౌడ్, నర్సింహులు, రాములు, ప్రేం తదితరులను ఎన్నుకున్నారు.

## రోబోటిక్స్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలి

**- ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు**




**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
రోబోటిక్స్ టెక్నాలజీతో ఉజ్వల భవిష్యత్తు సోహం అకాడమీ ప్రతినిధి ప్రహర్ష రోబోటిక్స్ టెక్నాలజీ పై విద్యార్థులు అవగాహన పెంచుకొంటే ముందు భవిష్యత్తులో మంచి ఫలితాలను పొందవచ్చు అని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ పటానమస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా, బిజినపల్లి మండల పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో శుక్రవారం సోహం అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో రోబోటిక్స్ టెక్నాలజీ పై ఒక్కరోజు అవగాగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సులో అకాడమీ ప్రతినిధులు విద్యా ర్థులకు 21 రకాల ఆక్టివిటీస్ పై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, రోబోట్ లకు మానవుల కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న కొన్ని సెన్సార్లు, యాక్చుయేటర్లు ఉంటాయని తెలిపారు. అనేక సందర్భాల్లో రోబోలు మనుషుల మాదిరిగా కాకుండా, రోబోలు విసుగు చెందవని, అవి అలసిపోయే వరకు, అవి మళ్ళీ మళ్ళీ అదే పని చేయగలవని అన్నారు. అనంతరం అకాడమీ తరఫునుండి విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ అవగాహన సదస్సులో అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, వెంకటేష్, ప్రకాష్, సోహం అకాడమీ ట్రైనర్ లు వర్షిత, యామిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోస్గి ఆరోగ్య కేంద్రం ఆదర్శంగా నిలవాలి

**రాష్ట్ర హెల్త్ మెడికల్ , ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోని మిగతా ఆరోగ్య కేంద్రాలకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు అన్నారు. ఇటీవల కాలంలో కోస్గి సీహెచ్‌సీకి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. శుక్రవారం నారాయణ పేట జిల్లాలోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, మెయిల్, ఫిమేల్ సర్జికల్ వార్డు, ట్రై ఏజ్, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు.

చిన్న పిల్లల వార్డులోకి వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులను చూసి ఆప్యాయంగా పలకరించారు. ఆ చిన్నారుల తల్లులతో మాట్లాడి పిల్లలకు వచ్చిన డెంగ్యూ జ్వరం ఎన్ని రోజుల క్రిత ం నుంచి ఉందని, ఆస్పత్రిలో ఎన్ని రోజుల నుంచి చికిత్స పొందుతున్నారని అడిగి తెలుసుకు న్నారు. జ్వరం తగ్గేవరకు చాలా జాగ్రత్తగా పిల్లలను చూసుకోవాలని తెలిపారు. కోస్గి సీ హెచ్ సీ పరిధిలో గ్రామాల వారీగా ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయనే వివరాల జాబితా ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్‌ను ఆదేశించారు. బ్లడ్ స్టోరేజ్ యూనిట్ కోస్గిలో ఏర్పాటు చేయాలన్నారు. స్క్రీనింగ్ క్యాంప్ ఈ నెల 17 నుండి ప్రారంభించాలని బ్రెస్ట్ క్యాన్సర్ ఓరల్ క్యాన్సర్ గురించి తెలుసుకున్నారు. ఎంతమంది మెడికల్ ఆఫీ సర్లు ఉన్నారని, ట్రైనింగ్ అయిన నర్సింగ్ వాళ్లు ల్యాబ్ లో ఎన్ని టెస్టులు చేస్తున్నా రననే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈసీజీ మిషన్ ఉందని, అలాగే డెంటల్ సర్వీస్, ఎక్స్ రే, డెర్మటాలాజీ, ఎల్.ఎఫ్.టి, ఈఎన్టీ సర్వీస్ ఆప్తాలమాజీ సేవలు అందించేందుకు సమీపంలోని ఆసుపత్రుల నుంచి వారానికి ఒక రోజు ఆయా విభాగాల వైద్య నిపుణులను రప్పించి సేవలు అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఫార్మసీలో కూడా సిస్టం ఎంట్రీ కావాల న్నారు. జనరిక్ స్టోర్ ఉందా లేదా అని అడిగారు. ప్రైవేట్ ఆస్పత్రుల ఎంప్యానల్ కచ్చితంగా చేయాలన్నారు. కోస్గి సీ హెచ్ సీ కి ఇంకా ఏమైనా రిక్వైర్ మెంట్స్ ఉంటే చెప్పాలని, సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని ఆమె సూచించారు. ఈ సమీక్ష లో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయే కుమార్, టిజిఎం ఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ఈడీ కౌటిల్య, సిఐఓ మంజునాథ్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ మసూద్ ఖాన్, ఐటీ ఈఅండ్‌సీ అధికారి యశ్వంత్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, వైద్యులు అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

## రోగాల బారిన పడుతున్న పట్టించుకోని అధికారులు

**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి కుతుబ్**

**అమరచింత జనం సాక్షి సెప్టెంబర్ 12**
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొంక నివానిపల్లి గ్రామంలో రోగాలు ప్రబలుతున్నాయని అధికారులు పట్టించుకోకుండా పాపాన పోలేదని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి కుతుబ్ ఆరోపించారు. శుక్రవారం నాడు అయిన గ్రామంలో స్థానిక ప్రజలతో కలిసి బురద మయమైన రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం కుతుబ్ మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో డెంగీ వ్యాధి ప్రబలి ఎంతో మంది ఆసుపత్రి పాలయ్యారని గుర్తు చేశారు. అపరిశుభ్ర వాతావరణంతో అంటూ వ్యాధులు వ్యాపిస్తున్నా యని గ్రామ పరిపాలన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలకు రోడ్లన్నీ బురదమయమై నడవలేని స్థితిలో గ్రామ ప్రజలు ఉన్నారని ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి పారి శుద్ధ



పనులను చేపట్టాలని అలాగే గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు. కురుమూర్తి,అంజి. తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ పెబ్బేరు రోడ్డు తెగిపాయే... రాకపోకలు నిలిచిపాయే

**బిల్లులు సగం సగం... రోడ్డు ఆగమాగం**

**రహదారి అస్తవ్యస్తం ...ప్రయాణం గందరగోళం**

**శాశ్వత పరిష్కారం చూపరా..**

**బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**శ్రీరంగాపూర్ అక్టోబర్ 12( జనం సాక్షి )**
రోడ్డు తెగిపోయి.. రాకపోకలు నిలిచిపోతు న్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోరా.. ? అని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం పెబ్బేరు మున్సి పాలిటీ చెలిమిల్ల - శేరుపల్లి సమీపంలో తెగిపోయిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తికాకపోవడంతో నిన్న కురిసిన వర్షానికి రోడ్డు తెగిపోయి రహదారి అస్తవ్యస్తమై... ప్రజల ప్రయాణం గందరగోళంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 గ్రామాల ప్రజలు, పెబ్బేరు, ఇతర దూరప్రాంతాలకు వెళ్లే ఎంతో మంది విద్యార్థుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. చేసినపనులకు బిల్లులు చెల్లించకపోవటంతోనే బ్రిడ్జి నిర్మా ణం పూర్తి చేయటంలో కాంట్రాక్టరు శ్రద్ధ చూపటం లేదని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించి కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు దేవర శివ, రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్,యశ్వంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



**సంగారెడ్డి ప్రతినిధి,సెప్టెంబర్ 12 (జనం సాక్షి)** ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, హొటల్ మేనేజ్మెంట్ కోర్సులు, బేకరీ ఐటమ్ తయారీ శిక్షణ అందే విధంగా ప్రోగ్రాంలు ప్రారంభించాలని, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, (యన్ ఐ టీ హెచ్ ఎ ఎమ్) డైరెక్టర్ వెంకటరమణలు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్, కోహిర్ భవనాన్ని సందర్శించారు. గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తక్షణమే వారం రోజుల్లో శుభ్రపరచి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ తాగు నీరు, విద్యుత్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి భవనాన్ని విద్యా, శిక్షణా కేంద్రంగా మార్చాలని సూచించారు. భవనాన్ని వినియోగంలోకి తెచ్చి, స్కిల్ డెవలప్మెంట్‌లో, హాస్పిటల్ మేనేజ్మెంట్, హొటల్ మేనేజ్మెంట్, ప్రోగ్రాంలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పూర్తి కాలం కోర్సులు కాకుండా, సర్టిఫికేషన్ , షార్ట్‌టర్మ్ కోర్సులు ప్రారంభించడం ద్వారా యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు.

ఈ భవనంలో హొటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులు ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సందర్భన లో యన్ఐటీ హెచ్ఎఎమ్) డైరెక్టర్ వెంకట రమణ, ఈడి ఎస్సి కార్పోరేషన్ రామాచారి, జిల్లా ఉపాదికలనాధికారి అనిల్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ తుల్జా నాయక్ జహీరా బాద్ ఆర్‌డిఓ దేవుజా, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ సొసైటీ చైర్మన్‌గా నరసింహారెడ్డి బాధ్యతలు



**టేక్మాల్, సెప్టెంబర్ 12 (జనం సాక్షి)** టేక్మాల్ సొసైటీ చైర్మన్ గా శుక్రవారం పీఏసీఎస్ సీఈఓ సాయిలు చేతుల మీదుగా నియామక పత్రాన్ని, బాధ్యతలు చేపట్టినట్టు నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఆకులపల్లి పాపయ్య,పులి సత్యనారాయణ, సర్వాణి లక్ష్మి, శ్రీరాములు, చందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ ఆధ్వర్యంలో నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాన్ కిషన్, మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మజార్, యూసుఫ్, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సేవాలాల్,శేఖర్ రెడ్డి, మానయ్య, కిషోర్, అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జీపీఓల నియామకం

**- ఎమ్మార్వో సరిత**



**నంగనూరు, సెప్టెంబర్ 12( జనం సాక్షి)** నంగునూరు మండలంలో 20 రెవెన్యూ గ్రామాలకు గాను 11 క్లస్టర్లను ఏర్పాటు చేసి, గ్రామ పాలన అధికారాలు( జిపిఓలు) నియా మకం అయినట్లు శుక్రవారం తహసీల్దార్ సరిత తెలిపారు. ఈ నియామకల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు, సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. క్లస్టర్ల వారీగా నియమించబడిన ప్రత్యేక జిపిఓలు:కొండంరాజుపల్లి, ఖాతా: ఎన్. మమత, ఘనాపూర్, అక్కనపల్లి: ఎం. శ్రీనాథ్,గట్లమల్యాల,సంతోష్ నగర్: జి. రమేష,నంగునూరు, సిద్ధనపేట: డి. దేవరాజు ఖానాపూర్,నాగరాజుపల్లి, అంక్సాపూర్ :ఆంజనేయులు నర్మెట్ట, మైసంపల్లి, అప్ప లాయి చెరువు: ఎన్. సాయిలు ముండ్రాయి, రాజగోపాల్పేట్: ఎం. శివరాజంపాలమాకుల: పి. మమత బద్దిపడగ, దర్గాపల్లి,జేపీ తండా: జి. రమేష్,మగ్గంపూర్, రాంపూర్: ఎస్. రవీందర్,కోనాయిపల్లి,వెంకటాపూర్,తిమ్మాయిపల్లి,ఈ నియామకాలతో మండలంలోని గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుతాయని తహసిల్దార్ సరిత తెలిపారు. ఈ జిపిఓలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సేవలు అందించడం లో కీలక పాత్ర పోషిస్తారన్నారు.



**గ్రామపాలన అధికారులు నియమాకం**

**మల్దకల్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** మల్దకల్ మండలానికి 8 మంది గ్రామ పాలన అధికారులు శుక్రవారం తాసిల్దార్ ఝాన్సీరాణి సమక్షంలో 8 మంది గ్రామపాలన అధికారులు (జిపిఓలు) విధుల్లో చేరారు. తాటికుంటకు మహాభాష, ఎల్కూరుకుపరశురాముడు, మల్దకల్‌కు రఘుపతి,కుర్తి రావులచెరువుకు లక్ష్మన్న, మద్దెలబండకు శివశంకర్, బిజ్వారంకు తెలుగు రంగన్న,పాల్వాయికు యాదగిరి, ఉలిగేపల్లికు గజేంద్ర గౌడ్,గ్రామపాలన అధికారులుగా నియమితుల య్యారు. ప్రభుత్వం జూనియర్ సహాయకులుగా గ్రామ పాలన అధికారులు పదోన్నతికల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. భూభారతి చట్టం అమలులో భాగంగా జిపిఓలను నియమించారు. విధి నిర్వహణలో పారదర్శకతతో నిబద్ధతతో న్యాయబద్ధంగా పనిచేయాలని గ్రామ పాలన అధికారులకు సూచించారు.ప్రభుత్వ ప్రైవేటు భూములు సర్వే నంబర్లు,చెరువులు కుంటలు, శిఖం భూములు,ఎఫ్ టిఎల్ బంపర్ జోన్లు పర్యవేక్షణ సమర్థవంతంగా పర్యవేక్షించాలన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయకర్తలుగా జిపిఓలు పనిచేయాలని సూచించారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షునిగా సత్యనారాయణ

**నర్సాపూర్ సెప్టెంబర్ 12 (జనం సాక్షి)** నర్సాపూర్ మండలం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షునిగా సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు, గౌరవ అధ్యక్షులుగా జైరుద్దీన్,ప్రధాన కార్యదర్శిగా శిరమని గంగారాం,కోశాధికారిగా యాకూబ్,ఉపాధ్యక్షులుగా విఠల్,రుక్కమ్మలు,సహాయ కార్యదర్శిగా లింగారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి నర్సింలు, ప్రచార కార్యదర్శిగా సోనీ బాయ్,కార్యవర్గ సభ్యులుగా సత్యనారాయణ, నరసింహులు,ఉర్మిళ లు ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శిరమని గంగారాములు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

## ఎస్టియుటిఎస్ నూతన కమిటీ ఎన్నిక





**చిలప్ చేడ్, 12సెప్టెంబర్ జనంసాక్షి :** మండల కేంద్రమైనటువంటి చిలప్ చేడ్ లో శుక్రవారం నాడు ఎస్ టియు టిఎస్ నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షులుగా ఈ వెంకటకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శిగా పి మహేష్ కుమార్, కోశాధికారిగా నవీన్ కుమార్ జిల్లా కార్యదర్శిగా ఆర్ సుభాష్ లని ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించారు. ఎన్నికల సమావేశానికి జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, జిల్లా అదనపు కార్యదర్శి ఎస్ నరేష్ లు హాజరు కావడం జరిగింది. ఎస్‌టియు టిఎస్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన మండల సంఘం నాయకులు ఉపాధ్యాయుల సమస్యలపై కృషి చేస్తామని అన్నారు.

## మాజీ సర్పంచ్ మృతి

**- ఎమ్మెల్యే పరామార్శ**



**శివ్వంపేట సెప్టెంబర్ 12 జనంసాక్షి:** మండల పరిధిలోని టిక్యా దేవమ్మ గూడెం మాజీ సర్పంచ్ తుక్యా నాయక్ మరణించారు. నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శుక్రవారం తుక్యా నాయక్ అంతక్రియాలకు హాజరయ్యారు. అంతకుముందు ఆమె బాధిత కుటుంబాన్ని మరామర్శించి వారికీ తాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతదేయం వద్ద నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, నాయకులు బోళ్ల భిక్షపతి, శ్రీశైలం యాదవ్, రాజేందర్, రవి నాయక్, పెంటయ్య గుప్తా లతో పాటు కార్యకర్తలు ఉన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే.ప్రణీత**

**చేర్యాల సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** మొక్కలు నాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రణీత తెలిపారు. శుక్రవారం ప్రతి ఉద్యోగి తల్లి పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట కలెక్టర్ ఆదేశాల మేరకు వన మహొత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్క నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో కుళ్ళిన గుడ్లు సప్లై

**చిలప్ చేడ్,12సెప్టెంబర్ జనంసాక్షి :**



చిన్నారులకు,గర్భిణీలకు,బాలింతలకు పంపిణీ చేసే గుడ్లు కుళ్లిపోయి రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.గర్భవతితో ఉన్న ఓ మహిళకు ఇచ్చిన గుడ్లు ఇంటికి వెళ్లి పగల గొట్టి చూడగా కుళ్లిపోయి ఉండడంతో ఒక్క సారిగా ఆ మహిళ అవాక్కయింది.ఈ ఘటన చిలప్ చేడ్ మండలంలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. చిలప్ చేడ్ మండలంలోని చండూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 2లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన ఓ మహిళ ప్రస్తుతం గర్భంతో ఉన్నది.ఆ మహిళకు అంగన్వాడీ కేంద్రం నుండి ఇచ్చే గుడ్లను బుధవారం ఇంటికి తీసుకెళ్లిన మహిళ గురువారం ఉదయం పగలగొట్టి చూడగా కుళ్లిపోయి ఉందని తెలిసింది.ఆ మహిళ వాళ్ళ అత్తతో కలిసి టీచర్ను నిలదీయగా నన్నేం చేయమంటావు వచ్చిన గుడ్లు ఇచ్చాను.నాకేం తెలుసు అని మాట్లాడడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఇలాంటి గుడ్లు తింటే ఆరోగ్యంగా ఉండడం కాదుకదా..ఉన్న ప్రాణం కాస్త ఊడిపోతుందని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు. ప్రభుత్వ అధికారులు గర్భిణీలకు ఇప్పటికైనా కుళ్ళిపోయిన గుడ్లను సరఫరా చేయకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపించారు

## బైకు ఢీకొని వ్యక్తి మృతి

**శివ్వంపేట సెప్టెంబర్ 12 జనంసాక్షి:**

బైకు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిన్నగొట్టిముక్క పంచాయతీ సొమ్య తండా శివారులో జరిగింది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొడిపల్లి మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన పరమేష్ (56) మంగళవారం ఇంట్లో కొడుకు ప్రదీప్ తో గొడవ పడి చిన్నగొట్టిముక్క నుంచి శివ్వంపేట వైపు నడుచుకుంటూ వెళ్తుండగా వెనకనుంచి అతివేగంతో వచ్చిన స్పైడర్ బైక్ ఢీకొట్టడం తో పరమేష్ తలకు, చాతికి, రెండు కాళ్లకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని అతడిని చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని వైద్యులు ధృవీకరించరన్నారు. మృతుని భార్య గుంజరి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నేటి లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 12( జనం సాక్షి)**

ఈనెల 13 శనివారం నిర్వహించనున్న లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర తెలిపారు. శుక్రవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర న్యాయవాదులతో ఈ నేల 13 వ తేదిన జాతియ లోకదలత్ సందర్భం గా సమావేశం నిర్వహించారు. సమావేశం లో న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చని అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్ ను విజయవంతం చేయాలని, కక్షి దారులకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య ,బార్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి ,సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




# గ్యాస్ లీకేజ్ ప్రమాదాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొడిపల్లి సెప్టెంబర్ 12, (జనంసాక్షి)**





గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా ప్రజలందరికీ అవగాహన అవసరమని, కొడిపల్లి మండలంలో ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో ఇటీవల గ్యాస్ ప్రమాదానికి గురైన ఇంటిని పరిశీలించి అనంతరం గ్యాస్ లీకేజీ ప్రమాదాల బారిన పడిన ఇంటిని పరిశీలించి మహిళలు వంటలు చేసేటప్పుడు గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. రెగ్యులేటర్స్, గ్యాస్ పైప్స్ కాలం చెల్ల గానే ఎప్పటికప్పుడు మార్చుకుంటూ ఉండాలని, గ్యాస్ డెలివరీ బాయ్ దగ్గర గ్యాస్ బండను తీసుకున్నప్పుడు పరిశీలనగా చూసుకోవాలన్నారు. గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా అవగాహన చాలా అవసరమని సూచించారు. అనంతరం గ్రామ పరిసరాలను పరిశీలించి సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందన్న ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని , ప్రజలకు విజ్ఞప్తి చేశారు పంచాయతీ శాఖ ద్వారా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టి దోమల లార్వాలను నిర్మూలించి ప్రజలకు విష జ్వరాలు సోకకుండా చూడాలన్నారు. తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల ద్వారా యూరియా అందజేత



**శివ్వంపేట సెప్టెంబర్ 12 జనంసాక్షి:** యూరియా కొరతను దృష్టిలో పెట్టుకొని డిమాండ్ కు తగ్గట్టు యూరియా అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన యూరియా ను వచ్చినట్లే ఎక్కడికక్కడ రైతు వేదికల ద్వారా రైతులకు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగానే శివ్వంపేట మండల వ్యవసాయ అధికారులు రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీకి శ్రీకారం చుట్టారు. శివంపేట మండలం దొంతి గ్రామంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం రైతులకు యూరియా సరఫరా చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ ఒకటి రెండు చోట్లలో యూరియా పంపిణీ జరగడం వల్ల రద్దీ ఎక్కువగా అయ్యి రైతులు ఎక్కువసేపు క్యూలో నిల్చోవడం జరుగుతున్న కారణంగా జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రధాన శాఖలతో పాటు అధనంగా రైతు వేదిక ల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఈ సమయంలో ఆమె వెంట పిఎసిఎస్ సీఈఓ మధు, ఏఈవోలు ఉన్నారు.

## ఏచూరి స్ఫూర్తితో ఉద్యమం : సీపీఐ (ఎం)



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 12 :** కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో మతోన్మాదంపై ఉద్యమం చేస్తామని సీపీఐ (ఎం) నాయకులు స్పష్టం చేశారు. చేర్యాల పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు హాజరై మాట్లాడుతూ.. నేడు దేశంలో బిజెపి,ఆర్ఎస్ఎస్ విహెచ్ పీ కలిసున్నటువంటి ప్రజల మధ్య కుల మతాల చిచ్చులు పెడుతూ లబ్ధి పొందాలని అలాగే దొంగ ఓట్ల తోటి అధికారంలోకి రావడానికి ఈవీఎం ఒక పావులాగా వాడుకుంటూ అనేక రాష్ట్రాలలో అధికారంలోకి వస్తుందని దీనిని యువత గమనించాలని ఈ మతోన్మాదం పై విద్యార్థులు యువత మహిళలు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యుల పోలోజు శ్రీహరి, శాఖ కార్యదర్శులు ఇప్పకాయల శోభ, ముత్యాల ప్రభాకర్, ఆముదాల నర్సిరెడ్డి, ఎస్డి ఇబ్రహీం, ఆముదాల రంజిత్ రెడ్డి, ఎర్రబోసు అశోక్, బొంగోని భాస్కర్, బుట్టి చందు, తుప్పతిరాజు, మీరు రోజు ప్రవీణ్, మంచాల నారాయణ గుప్త, ఎండి నూర్ బి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 12 :** చేర్యాల మండలంలోని 132/33 కేవీ ముస్త్యాలో శనివారం విద్యుత్ మరమ్మతులు ఉన్నందున ఆకునూరు, రాంపూర్, మాసిరెడ్డిపల్లి,కొత్త-పాత దొమ్మాట, కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపూరి, చిట్యాల, తాడూరు, దానంపల్లి గ్రామాలకు నేడు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు త్రీపేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేసి సింగల్ పేజ్ సరఫరా ఉంటుందని రూరల్ ఏఈ కనకయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

## సైంటిస్టులు క్షేత్రస్థాయి వ్యవసాయ పరిశోధన




**చిలప్ చేడ్,12సెప్టెంబర్ జనంసాక్షి :** కృషి విజ్ఞాన కేంద్రం తునికి, జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో మండలంలోని శిలాంపల్లి గ్రామంలో 29 రాష్ట్రాల నుండి 107 మంది యువ శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించినారు. ముఖ్య అతిథిగా డాక్టర్ గోపాల్ లాల్ డైరెక్టర్, ఐసీఏఆర్, నేషనల్ అకాడమీ ఆఫ్ జనరల్ రీసెర్చ్ మేనేజర్, 115 వ వ్యవసాయ పరిశోధన సేవా పునాది శిక్షణ క్షేత్ర అవగాహన కార్యక్రమంలో భాగంగా 107 మంది యువ శాస్త్రవేత్తలు గ్రామీణ వ్యవసాయ విశ్లేషణాత్మక సదస్సు నిర్వహించడం కొరకు 6 విభాగాలుగా విభజించడం జరిగింది విశ్లేషణ ద్వారా ఆరు విభాగాలుగా విభజించిన శాస్త్రవేత్తలు వారు శిలాంపల్లి గ్రామంలోని వీధులలో పర్యటించి గ్రామ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలన చేశారు అనంతరం శాస్త్రవేత్తలు సమావేశం ఏర్పాటు చేసుకొని శిలాంపల్లి గ్రామ పటాన్ని వేసి గ్రామంలో వారు పరిశీలించిన పంటలపై గ్రామంలోని వసతులపై



రైతులకు గ్రామస్తులకు వివరిస్తూ వారి సమస్యల గురించి చర్చించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ దామోదర్ రెడ్డి ప్రిన్సిపాల్ సైంటిస్ట్ 115 ఫోకర్స్ కోర్స్ డైరెక్టర్, డాక్టర్ వెంకట కుమార్ ఐసిఏఆర్, ఎన్ఎఎఆర్ఎం, డాక్టర్ వెంకటేశం ఐసిఏఆర్,ఎన్ఎఎఆర్ఎం, డాక్టర్ రమేష్ నాయక్, డాక్టర్ లక్ష్మణ్, కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్తలు డాక్టర్ సంభోజి నాల్కర్, డాక్టర్ రవికుమార్, యువ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ప్రజలు యోగక్షేమాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** జిల్లాలో భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులు కాజ్వేలు, చెరువులు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వతంగా చేపట్టే పనులపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులతో ఇతర అధికారులతో కలిసి శుక్రవారం కలెక్టరేట్లో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సమీక్షించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజా పాలనలో నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి అవసరాలు యోగక్షేమాలు తీర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఎస్‌డిఆర్ఎఫ్ నిధులు 10 కోట్లు ఉన్నాయని విపత్తు నిధులు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకృతి విపత్తుల నేపధ్యంలో భారీ వర్షాలు వరదలతో జిల్లాలో పంచాయతీరాజ్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించిన రోడ్లు కల్వర్టులు, కాజు వేలు చెరువులు పెద్ద ఎత్తున నష్టం వాటిలిందని చెప్పారు. ఎస్‌డిఆర్ఎఫ్ నిధులతో తాత్కాలిక, శాశ్వత పనులు అంచనాలు సంబంధిత శాఖల ద్వారా అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.

పనులు వేగవంతం చేసి ప్రజలకు రవాణా సౌకర్యానికి ఇబ్బంది లేకుండా చూడాలని, అధికారులను ఆదేశించారు. అనంతరం మెదక్ సుందరీకరణపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ డిఈతో కలిసి చర్చించారు. మెదక్ పట్టణం సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని, మెదక్ అన్ని జిల్లాల కంటే వినూత్నంగా ముందు వరుసలో ఉండాలని ఐలవ్ మెదక్ అనే నినాదంతో ఉండాలన్నారు. ఎంట్రన్స్ రోడ్డు లైటింగ్ మూడు చౌరస్తాలు సుందరీకరణ, బ్రాస్ మెటీరియల్ తో అంబేద్కర్ విగ్రహం తయారు చేయించాలని, మెదక్ చర్చిలో సెంట్రల్ లైటింగ్ ఇంటర్నల్ సిసి రోడ్స్ సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈ నరసింహులు, ఇరిగేషన్ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య ప్రణాళికా అధికారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో గురువులే మార్గదర్శకులు

**విద్య , వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత**

**సుమారు 160 ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా జేఎన్టీయూ అభివృద్ధి**

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ**






**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12( జనం సాక్షి)** సమాజ నిర్మాణంలో గురువులే మార్గదర్శకులని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయులకుజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆందోల్ మండలం ,సంగుపేట లోని లక్ష్మీదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రభుత్వం విద్య , వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందోల్ నియో జక వర్గాన్ని విద్య, వైజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . నియోజక వర్గంలో బాలికల విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళా పాలిటెక్నిక్ కాలేజ్‌లు, నర్సింగ్ కాలేజీ లు, కేజీబీవీలు, మోడల్ స్కూల్‌లు, గురుకులాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. సుమారు 160 ఎకరాల్లో జేఎన్టీయూ ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మెరుగైన విద్య, ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిదే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. సమాజంలో మార్పు తేవడంలో, సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని అన్నారు . విద్యార్థులకు శాశ్వత దిశానిర్దేశం చేసే వారు ఉపాధ్యాయులు. గురువు అనేది సమాజానికి ఆదర్శం చూపించే వ్యక్తి. 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్న శ్లోకం ఈ సత్యాన్ని ప్రతిపాదిస్తోంది అని మంత్రి పేర్కొన్నారు. విద్య, వైద్యరంగాలు ప్రతి కుటుంబానికి మౌలిక అవసరాలని ఆయన హితవు పలికారు. విద్యార్థుల్లో నైపుణ్యం, ప్రమాణాలతో కూడిన బోధన ద్వారా మాత్రమే లక్ష్యం సాధన దిశగా నడిపించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలే దేశానికి నిజమైన ఆస్తి కాబట్టి వారిని సమగ్రంగా తీర్చిదిద్దడంలో గురువుల భూమిక మరువరానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 150 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తూ, వారి సేవలను మంత్రి ప్రశంసించారు. సమాజాన్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కర్తవ్యభారం ఉపాధ్యాయులదేనని గుర్తుచేస్తూ, అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో మరింత కృషి చేస్తూ, తమ వృత్తి పట్ల సమగ్ర నిబద్ధతతో ముందుకు సాగాలని కోరారు. ఈ వేడుకల్లో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

### - ఎస్సై శంకర్

**అల్లాదుర్గం సెప్టెంబర్12( జనంసాక్షి) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని అల్లాదుర్గం ఎస్ఐ శంకర్ అన్నారు. శుక్రవారం జాతీయ లోక్ ఆదాలత్ లో భాగంగా మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వారిని ఎస్ఐ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం వారితో ఫైన్ కట్టించడంతో పాటు వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మళ్లీ మద్యం తాగి పట్టుపడితే ఫైన్ తో పాటు జైలు శిక్ష కూడా పడుతుందని ఆయన హెచ్చరించారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

### - కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



**అమీన్పూర్ సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** భారతి నగర్ డివిజన్ పరిధిలో చేయాల్సిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కరణ్ ను కోరారు. శుక్రవారం జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి కమిషనర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అత్యవసరంగా జరగాల్సిన సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు కావాల్సి ఉందన్నారు. ఆ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ : భాజపా



**పాపన్నపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** భాజపా సీనియర్ నాయకులు మల్లెం నారాయణ తల్లి దుర్గమ్మ ఇటీవల మృతి చెందిది. శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ యూసుఫ్ పేట లో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా నిచ్చారు. నాయకులు గడ్డం కాశీనాథ్,బైండ్ల సత్యనారాయణ,నాయకులు ఎం ఏల్ ఎన్ రెడ్డి,బికొండ రాములు ఉన్నారు .

## రెండు క్వింటాలు పిడిఎస్ బియ్యం పట్టివేత

**మల్దకల్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)** మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం అమరవాయి గ్రామానికిచెందిన ఎరుకలి జయన్న చెందినరెండు క్వింటాల పిడియస్ బియ్యం పట్టుకున్నారు. బియ్యాన్ని రాయచూర్ కు తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నందీకర్ తెలిపారు.





# ఏడుకొండలుపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి**

**నర్వ సెప్టెంబర్ 12(జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం పొందిన ఏడుకొండలుపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ క్రిమినల్ కేసులను నమోదు చేయాలని తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చిన అప్పటి నర్వ మండల తహసిల్దార్ సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం చేస్తున్న ఏడుకొండలపై వెంటనే చర్యలు చేపట్టాలని నర్వ మండల తాసిల్దార్ మల్లారెడ్డికి మెమోరాండం అందజేశారు. యాంకి గ్రామానికి చెందిన డి ఏడుకొండలు ప్రస్తుతం మాగనూరు మండలంలోని అడవి సత్యారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. 2018లో జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా హాల్ టికెట్ నెంబర్ : 2621130 (ఎస్సీ) షెడ్యూల్డ్ కాస్ట్ జనరల్ కేటగిరీలో స్టేట్ ర్యాంక్ 26199లో ఎంపిక అయ్యాడు. బీసీ కురవ సామాజిక వర్గానికి చెందినప్పటికీ మోసపూరితంగా అప్పటి నర్వ మండల తహసిల్దార్ సంబంధిత అధికారుల ద్వారా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని పొంది ఉద్యోగంలో చేరాడు తప్పుడు కుల ధ్రువీకరణ పై విచారణ చేపట్టి ఈయనను వెంటనే ఉద్యోగంలో నుండి తొలగించి,అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ క్రిమినల్ కేసులను నమోదు చేయాలని తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చినటువంటి 2018కి ముందు ఉన్న నర్వ మండల తహసిల్దార్ సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు,చర్యలు తీసుకోకపోతే అంబేద్కర్ యువజన సంఘం,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గుడిసే వెంకటయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నర్వ మండల ఇన్చార్జి జీర్గల్ నగేష్ మాదిగ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శరణప్ప ఎమ్మార్పీఎస్ నాయకులు కట్టా నర్సింలు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ దండు రామాంజనేయులు లంకల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు బుడ్డన్న యాంకి గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు రాములు నర్వ గ్రామా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కట్టా వెంకటేష్ నరసింహులు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నాయకులు వీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మండల ప్రజా సమస్యలపై 16న మహా ధర్నా

**కృష్ణ, సెప్టెంబర్ 12(జనం సాక్షి) :నారాయణపేట జిల్లా కృష్ణ మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16** కృష్ణ ఎంపీడీవో ఆఫీసు సమీప మెయిన్ రోడ్డుపై రాస్తారోకో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అఖిల పక్షం నాయకులు తెలిపారు. మండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ, కొన్ని అత్యవసర సమస్యరోడ్లు కృష్ణ ఎంపీడీవో ఆఫీస్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న రోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయనీ, కృష్ణ మరాఠీ గల్లీ రోడ్డు కూడా పూర్తిగా ధ్వంసమై, బస్సులు వెళ్లడానికి ఇబ్బంది ప్రతిరోజూ యాత్రికులు వచ్చే కృష్ణ నది రోడ్డు చెడిపోయి, వర్షాకాలంలో డ్రైనేజ్ నీరు రోడ్డుపైకి వచ్చి యాత్రికులకు ఇబ్బందులు కలిగిస్తోందనీ దీని వలన కృష్ణ పుణ్యక్షేత్రా నికి వచ్చే భక్తుల సంఖ్య తగ్గిపోయిందనీ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగేమండల కేంద్రంలో త్రాగునీటి సమస్య చాలా తీవ్రమైందనీ. ప్రజలు రైల్వే స్టేషన్‌కి వెళ్లి మంచినీరు తెచ్చుకోవలసి వస్తోంద న్నారు.ప్రభుత్వ భవనాలు విద్యా సంస్థలు:మండల ఏర్పడి ఎన్నో సంవత్సరాలు అయినా ఇప్పటికీ తహసీల్దార్ ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్‌ల కు సొంత ప్రభుత్వ భవనాలు లేవన్నారు. మండల కేంద్రంలో డ్రైనేజ్ పూర్తిగా దెబ్బతిందని,సుమారు 40 సంవత్సరాల క్రితం శేషాద్రి పవర్స్ సంస్థ రైతుల భూము లను తక్కువ ధరలకు ఎకరాకు 8,500 తరువాత 1,00,000 కొనుగోలు చేసి, ఇప్పటి వరకు ఎటువంటి ఫ్యాక్టరీ స్థాపించకుండా కాలయాపన చేస్తోందన్నారు. ఇప్పుడు ఆ భూములను అగ్రవాల్ గ్రూప్స్ ఎక్కువ ధరలకు అమ్మే అవకాశం ఉందన్న అనుమానం ప్రజల్లో ఉందన్నారు సమస్యలపై ఇప్పటికే ఎన్నిసార్లు ఎమ్మెల్యే, ఎంపీ, ముఖ్య మంత్రికి విన్నవించామని ఇప్పటి వరకు ఎటువంటి పరిష్కారం లభించలేదన్నారు. ఈ సమ స్యలను మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చేందుకు రాస్తారోకో చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రాస్తా రోకో కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అఖిల పక్షం నాయకులు శివరాజ్ పాటిల్, బిఆర్ఎస్,నల్లే నరసప్ప, బిజెపి మండల అధ్యక్షుడు,అమర దీక్షిత్, బిజెపి నాయకుడు, శంకర్ నాయక్, కృష్ణ మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కోరారు.

# రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్రం

**- ఏచూరి మృతి దేశప్రజలకు, సీపీఐ(ఎం) పార్టీకి తీరనిలోటు**

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 12( జనం సాక్షి)**
రాష్ట్రాల హక్కులను హరిస్తు కేంద్రం పరిపాలిస్తుందని, గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు ఆరోపించారు. శుక్రవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్ లో సీపీఐ(ఎం) మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మతోన్మాదదాడులు–రాజ్యాంగం–సెక్యూలరిజం ఆవశ్యకత అనే అంశంపై సెమినార్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. చుక్క రాములు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మృతి భారతదేశ ప్రజలకు, సీపీఐ(ఎం) పార్టీకి తీరనిలోటన్నారు. ఈ సెమినార్ లో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, ఎం. మానిక్యం, జిల్లా కమిటీ సభ్యులు యం యాదగిరి,రేవంత్, నాయకులు బాగారెడ్డి, రాజయ్య,అశోక్, భూషణం, మహేష్, రమేష్ గౌడ్,వివిధ ప్రజాసంఘాల నాయకులు, వివిధ కంపెనీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలి**

**జిల్లా యంత్రాంగం ప్రజల రక్షణలో అందుబాటులో ఉంది**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** జిల్లా లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ మున్సిపాలిటీలోని గోల్కొండ వీధి, గాంధీ నగర్ లో ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఇండ్లలోకి నీరు చేరిన ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో లోతట్టు ప్రాంతాలలో అధిక వర్షాలు నేపథ్యంలో భారీ వరద నీరు వచ్చి చేరుతుందని పరిష్కార మార్గాలు అన్వేషించి తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారిస్తున్నామన్నారు. మురికి కాలువలు చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. భారీ వర్షాలు నేపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని కోరారు. మన జిల్లాలో కొన్ని చోట్ల భారీగా వర్షపాతం నమోదైంది అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**- స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా**

**నారాయణపేట జిల్లా బ్యూరో / మద్దూర్/ (జనం సాక్షి):**మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా చొంగ్తూ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్య సేవల గురించి రోగులతో వాకబు చేశారు. అనంతరం ఆస్పత్రిలో కలెక్టర్, స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ముఖ్య అధికారులతో ఆస్పత్రి అభివృద్ధి, ప్రగతి,అవసరమైన వసతి సదుపాయాల గురించి సమీక్ష నిర్వహించారు. బిల్డింగ్, , డ్రగ్స్ పెసిలిటీ, ఎన్ సీ డి స్క్రీనింగ్, టీబీ టెస్ట్, తదితర వాటి గురించి చర్చించారు. ఆస్పత్రికి వెయిటింగ్ కుర్చీలు, బెడ్స్, అవసరమని ఆర్ ఎం వో పావని కోరారు. ఇంకా ఏమైనా అవసరమా ఉంటే ప్రతిపాదనలు పంపించాలని హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా సూచించారు.

# రామచంద్రాపురంలో రూ.6.25 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్పూర్, సెప్టెంబర్ 12, (జనం సాక్షి) :** ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ రామచంద్రాపురం డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో రూ. 3.20 కోట్లతో చేపట్టనున్న థీమ్ పార్క్ పనులకు, రూ. 1.07కోట్లతో కాకతీయ నగర్ కాలనీలో యూజీడీలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రామచంద్రాపురం స్మశాన వాటికలో రూ. 1.98కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరికీ మెరుగైన పరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. కాలనీలలో ధ్వంసమైన రహదారుల స్థానంలో నూతన రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. కాలనీలలో ప్రభుత్వ స్థలాలు



ఉన్నచోట్ల థీమ్ పార్కులు నిర్మిస్తూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూరుగడ్డ నగేష్, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, రాజు, రాజేష్, జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# దశ దినకర్మలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి

**జడ్చర్ల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బి.ఆర్ రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పట్టణానికి చెందిన కీ.శే బెనికిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (బి.ఎస్ రెడ్డి) దశదిన కర్మ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవీందర్ దంపతులు హాజరై బి.ఎస్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జైలు శిక్షకు బదులుగా సమాజ సేవ

**- ప్రజలకు సందేశం ఇచ్చిన గద్వాల కోర్టు**
**- ప్లకార్డు పట్టుకుని మత్తుపై అవగాహన కల్పించారు**
**- బిఎన్ఎస్ఎస్ కొత్త చట్టం కింద జిల్లాలో తొలి తీర్పు**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 12 (జనం సాక్షి)బీ** నూతనంగా అమల్లోకి వచ్చిన భారత న్యాయ సురక్షా స్మృతి చట్టం మేరకు జోగులాంబ గద్వాల జిల్లాలో తొలి తీర్పు వెల్లడయింది. ఈ చట్టంలోని 355వ సెక్షన్ ఉపయోగిస్తూ గురవారం గద్వాల మొదటి అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉదయ్ నాయక్ మద్యం మత్తులో పోలీసులకు చిక్కిన ఓ వ్యక్తికి జైలు శిక్షకు బదులుగా సమాజ సేవ విధిస్తూ తీర్పునిచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే జిల్లాలోని కేటి దొడ్డి మండలమునకు చెందిన రాజు అనే యువకుడుతో పాటు ,ఉమ్మిత్యాల గ్రామానికి చెందిన ఈరన్న (30) అనే వ్యక్తి అదే మండలంలోని నందిన్నె గ్రామం వెలపల ప్రధాన రోడ్డు పక్కన మద్యం సేవిస్తూ పోలీసులకు చిక్కాడు. అదుపులోకి తీసుకున్న స్థానిక ఎస్సైబిజ్జా శ్రీనివాసులు కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరపరిచారు. ఈ కేసు విచారణ సందర్భంగా కోర్టులో హాజరైన నిందితుడు ఈరన్న, రాజులు తన తప్పును అంగీకరించారు, దీనితో కోర్టు పునరావాసం, సమాజానికి మేలుచేసే విధంగా శిక్షను విధించడం సము చితమని అభిప్రాయపడింది. తీర్పు ప్రకారం, నిందితుడు శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి 11:30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రి జంక్షన్ వద్ద "మత్తులో వాహనం నడపవద్దు" అని రాసిన ప్లకార్డు పట్టుకుని నిలబడి మద్యం మత్తులో వాహనాలు నడిపే వారికి హెచ్చరికలు వెళ్లేలా వారు ప్రదర్శించారు. ట్రాఫిక్ ఎస్ఐ తో పాటు ట్రాఫిక్ సిబ్బంది వారి కనుసన్నలలో ఈ ప్రదర్శన జరిగింది. అటు ఇటు వెళ్లే వాహనదారులు వారిని చూసి ఆశ్చర్యపోయి, తాము కూడా మద్యం సేవిస్తే వీరికి పట్టిన గతే మనకు కూడా పడుతుందేమో అని మనసులో మదనపడుతూ వెళ్ళిపోతున్నారు. ఇలాంటి శిక్ష మునుపెన్నడూ లేని విధంగా ఉండంతో గద్వాల జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో చర్చించుకుంటున్నారు. శిక్ష దండన రూపంలో కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలి. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కలిగించడం అవసరం" అని న్యాయమూర్తి ఉదయ నాయక్ ఈ సందర్భంగా తమ తీర్పులో పేర్కొన్నారు. ఈ తీర్పు సమాజంలో మద్యం మత్తులో వాహనం నడిపే వారిపై కఠిన హెచ్చరికగా, అలాగే ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే అలవాట్లపై ఒక జాగృతి సందేశంగా నిలిచే అవకాశం ఉందనీ తెలుస్తుంది.

# శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో రూమ్ నిర్మాణానికి విరాళం



**అచ్చంపేట సెప్టెంబర్ 12 జనం సాక్షి :** శ్రీశైల ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం రంగాపురం గ్రామం , అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా ఈరోజు శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుని ఉన్నారు ఈ సందర్భంగా పూర్ణకుంభంతో స్వాగతం గణపతి పూజ అమ్మవారి పూజ అభిషేకము కుంకుమార్చన కార్యక్రమంలో నిర్వహించి వేద ఆశీర్వాదం ఇవ్వడం జరిగినది ది. ఈ సందర్భంగా చిక్కుడు వంశీకృష్ణ అనురాధ దంపతు ల. చేతుల మీదుగా కీర్తిశేషులు తిప్పర్తి రుక్మారెడ్డి వారి ధర్మపత్ని తిప్పర్తి పద్మమ్మ జ్ఞాపకార్థం ఆలయం నందు రూము నిర్మాణమునకు వారి కుమారుడు తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి. మాజీఎంపీపీ గ గట్టుకాడి పల్లి గ్రామం ఉప్పనంతల మండలం రూము నిర్మాణమునకు రూపాయలు ఐదు లక్షలు 5,00,000.00 . విరాళమును అందజేసినారు. ఇట్టి కార్యక్రమమున ఆలయ చైర్మన్ బీరం మాధవ రెడ్డి గ మరియు ఆలయ పాలకమండలి కమిటీ సభ్యులు ఆలయ కార్యనిర్వహణాధికా రి పాల్గొన్నారు ఈ సందర్భంగా తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీరం మాధవ రెడ్డి చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు ఆలయ కార్యనిర్వహణాధికారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పరుగుల పోటీలో నాగర్ కర్నూల్ జిల్లా వాసికి మూడో ప్రైజు

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్**




**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 12(జనంసాక్షి ):** శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని రాణిగంజ్ యూత్ హాస్టల్ మైదానములో విద్యార్థిని విద్యార్థులకు పరుగుల పోటీ నిర్వహించారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణపై విస్తృత ప్రచారంలో భాగంగా ప్రతి సంవత్సరం 33 జిల్లాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు ఈ పోటీ నిర్వహిస్తారు. నాగర్ కర్నూల్ జిల్లా నుండి కొల్లాపూర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థిని కుమారి రాజేశ్వరి 5 కె పరుగుల పోటీలుపాల్గొని మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసన్ వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా 15 వేల రూపాయల బహుమతిని చెక్కు రూపంలో, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే రవికుమార్కు, కుమారి రాజేశ్వరిని అభినందించారు.






# పీర్లగుట్ట ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**- మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్**

**వనపర్తి,సెప్టెంబర్12(జనంసాక్షి):** జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ స్థానిక ఎంఈఓ కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. శాంతినగర్, పీర్లగుట్ట కాలనీలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మూత్రశాల మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయురాలు విద్యాబోధన అందిస్తున్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఐదు తరగతులకు ఒకటే గది ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అదనపు గదులను నిర్మించాలని అన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో బి ఆర్ ఎస్ , విద్యార్ధి విభాగం నుండి పెద్ద మొత్తంలో నిరసన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సిరివాటి శంకర్, విభూది చంద్రయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కృష్ణ, సెప్టెంబర్ 12(జనం సాక్షి):**



కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ చెక్ పోస్ట్ సమిపంలో కృష్ణ బ్రిడ్జ వద్ద శు క్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో మృతి చెందాడు. కృష్ణ ఎస్ఐ నవిద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయిచుర్ నుంచి యాదగిర్ వెళ్ళుతున్న బస్సు ను, దేవసూర్ కు బైక్ పై వెళుతున్న సుగురెడ్డి జె రెడ్డికి, (40)వ, డి కొని కింద పడగా వెనకనే వస్తున్న లారీ వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రాయిచుర్ రిమ్స్ ఆస్పత్రికి తరలించిన ఫలితం లేకపోయింది. ఆస్పత్రిలో మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీచర్స్ డే సంబరాలు



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 12(జనం సాక్షి):** టిఆర్ఎస్ఎంఎ (తెలంగాణ రికగ్నైజడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) సౌజన్యంతో నాగర్ కర్నూలు జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రటరీ హలరాజు, ట్రెజరర్ వెంకటేష్ గార్ల ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు ఘనంగా



జరిగాయి. టీచర్స్ డే సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి డిఓకి విన్నవించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, గౌరవ అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధు సూదన్, ట్రెజరర్ రాఘవేందర్ రెడ్డి, జిల్లా జిల్లాలో ని తాలుకాల అధ్యక్షులు పాల్గొన్నారు.



# పేద ప్రజల కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఇంద్రకంటి వెంకటేష్**

**వీపనగండ్ల, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో అర్హులైన వారికి నూతన రేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి అని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క నూతన రేషన్ కార్డు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మౌలాలి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ ధనుంజయుడు, కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు రామచంద్రయ్య, టైలర్ రాముడు,ఉడుత కృష్ణయ్య, శేఖర్, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకి మంత్రి సన్మానం

**- మునిపల్లి మండలం నుంచి 19 మంది ఎంపిక**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 12 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది మండలాలకి చెందిన వివిధ పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులకు శాలువా పూలమాలతో పాటు జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. మునిపల్లి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 19 మంది ఉపాధ్యాయులకు మంత్రి సన్మానించారు. మునిపల్లి మండల ఉత్తమ ఉపాధ్యాయులు వీరే.... ఎస్.శశికళ జెడ్పిహెచ్ఎస్ మేళసంగం, టి.అనిత బుదేరా, పి.ఉమేష్ జెడ్పిహెచ్ఎస్ కంకల్, సిహెచ్.కల్పన జెడ్పిహెచ్ఎస్ మునిపల్లి ఎ.వెంకటేశం జెడ్పిహెచ్ఎస్ లోని కలాన్, కె.హైమావతి జెడ్పిహెచ్ఎస్ తెలుగు మీడియం కంకోల్, కె. ఆనంద్ రాజ్ జెడ్పిహెచ్ఎస్ ఖమ్మంపల్లి, ఎం. అనంత మోడల్ స్కూల్ మునిపల్లి, డి.వాణి శ్రీ కేజీబీవీ తాటిపల్లి, ఎస్.ప్రకాశం ఎంపీపీఎస్ ఖమ్మంపల్లి, సి. వెంకట్రాంరెడ్డి ఎంపీపీఎస్ లోనికలన్, ఎ.ఉమా రాణి ఎంపీపీఎస్ తాటిపల్లి, సిహెచ్ శివ శంకర్ ఎంపీపీఎస్ గొర్రెఘూట్, ఎం.అశోక్ ఎంపీపీఎస్ బుదేరా, కె.శరణమ్మ ఎంపీపీఎస్ మునిపల్లి, ఎ.స్వప్న ఎంపీపీఎస్ చిన్న చెల్మెడ, ఎల్. మోహిని ఎంపీపీఎస్ అంతారం, తస్లీం బేగం ఎంపీపీఎస్ కంకోల్, సయ్యదా నిసా గౌహెర్ జడ్పిహెచ్ఎస్ కంకోల్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి భీమ్ సింగ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



**వీపనగండ్ల, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ తరగతులో నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు ప్రయోగాత్మ రూపంలో బోధించాలని అన్నారు. ఎస్ వి హెచ్ ఆర్, ఖాన్ అకాడమీ పులను ప్రతి పాఠశాలలో అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు, జిల్లాస్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ పి లు మల్లేష్ కుమార్, అక్బర్ పాషా, శివ రాములు, ఉపాధ్యాయులు, సిఆర్పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందెం శిబిరంపై దాడి

**అయిజ/రాజోలి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**

అయిజ మండలంలోని ఎక్లాస్పురం గ్రామ శివారులో కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా కోడి పందెలు నిర్వహిస్తుండగా శుక్రవారం అయిజ పోలీసులు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి దాడి చేయగా కొంతమంది పరారీలో ఉండగా..నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో 11 బైకులు, 3 మొబైల్ ఫోన్లు, రూ. 3,750 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## జర్నలిస్టును పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ధర్మారం గ్రామంలో జర్నలిస్టు మారెళ్ల లక్ష్మారెడ్డి మాతృమూర్తి మరెళ్ల బాలమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసు కున్న జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శిం చారు. కార్యక్రమంలో మద్దూరు మండల పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం, మండల సీనియర్ నాయకులు చేర్యాల మార్కెట్ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మారెళ్ళ భాస్కర్ రెడ్డి, మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, గద్దల మహేందర్, ధర్మారం గ్రామ నాయకులు బొంగురం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కూరెళ్ల బాలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.






## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై కె. రాణి

**వీపనగండ్ల, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను శుక్రవారం ఉదయం స్థానిక ఎస్సై కే. రాణి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాక్టర్ యజమాని సుధాకర్ పైన కేసు నమోదు చేశామని అన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**నంగునూరు, సెప్టెంబర్ 12( జనం సాక్షి)**

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యం మృతి చెందిన పలు కార్యకర్తల కుటుంబాలను శుక్రవారం రోజు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు.నంగునూరు గ్రామాల చెందిన నంగునూర్ మండల సీనియర్ నాయకులు చలికాని మల్లేశం తల్లి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగ , వారి కుటుంబాన్ని, అదేవిధంగా పార్టీ యువ నాయకుడు ఆకుబత్తిని రాము బావ,ఘన్ పూర్ గ్రామానికి చెందిన ఆర్ ఎం పి,స్వర్గం సత్యం ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం తిమ్మాయపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చట్టబోయిన మధు, మోతుకు నరసింహులు కుటుంబాలను పరామర్శి%శీ%చి అధైర్య పడవద్దు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు భరోసా కల్పించారు. పరామర్శా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, లింగం గౌడ్, కొల రమేష్ గౌడ్,ఎల్లంకి మైపాల్ రెడ్డి మాజీ సర్పంచులు లత -కృష్ణ, నర్సింలు,మాజీ ఎంపీటీసీ నర్సిములు, నాయకులు చేర్యాల రాజు, స్వామి,టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

